క్లుప్తంగా

తైక్వాండో క్రీడలో ఉచిత శిక్షణ

తిరుపతి ఎడ్యుకేషన్: వేసవి సెలవుల నేపథ్యంలో ఈ నెల 29 నుంచి ఏప్రిల్ 30వ తేదీ వరకు తైక్వాండో క్రీడలో ఉచితంగా శిక్షణ ఇవ్వనున్నట్లు కోచ్ డాక్టర్ కె.గోపినాయుడు ఒక ప్రకటనలో తెలిపారు. తిరుపతి శ్రీదేవి కాంప్లెక్స్‌లోని తైక్వాండో శిక్షణ కేంద్రంలో ప్రతి రోజూ ఉదయం 6 నుంచి 8గంటల వరకు ఉచిత శిక్షణ ఉంటుందని పేర్కొన్నారు. ఒలింపిక్స్ గుర్తింపు పొందిన తైక్వాండో ఆత్మ రక్షణ క్రీడ అని తెలిపారు. ఆసక్తి ఉన్న వారు 95731 44231, 81217 71968 నంబర్లలో సంప్రదించాలని ఆయన కోరారు.

రైల్వే అసిస్టెంట్ సెక్యూరిటీ కమిషనర్‌గా రాజగోపాల్‌రెడ్డి



తిరుపతి రైల్వే స్టేషన్ డైరెక్టర్ కె.సత్యనారాయణతో రాజగోపాల్‌రెడ్డి

తిరుపతి(అలిపిరి): రేణిగుంట రైల్వే అసిస్టెంట్ సెక్యూరిటీ కమిషనర్‌గా కె.రాజగోపాల్ రెడ్డి బుధవారం పదవీ బాధ్యతలు చేపట్టారు. గతంలో ఈయన రైల్వే శిక్షణ కేంద్రం మౌలాలిలో ఉప ప్రధానోపాధ్యాయుడిగా విధులను నిర్వహించారు. అసిస్టెంట్ సెక్యూరిటీ కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన ఆయన గురువారం తిరుపతి స్టేషన్ డైరెక్టర్ కె.సత్యనారాయణను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తిరుపతిలోని రైల్వే భద్రతా దళం కార్యాలయాన్ని పరిశీలించి సీఐ, ఎస్ఐ, సిబ్బందితో సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో ఇన్‌స్పెక్టర్ మధుసూదన్, ఎస్ఐలు రాంబాబు, రామకృష్ణారెడ్డి తదితరులు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.


ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం



సమావేశంలో మాట్లాడుతున్న ప్రజా వేదిక ప్రధాన కార్యదర్శి కె.కుమార్‌రెడ్డి

తిరుపతి కల్చరల్: రాజకీయాలతో నిమిత్తం లేకుండా ప్రజలను సమైక్య పరచడానికి, వారి సమస్యలు పరిష్కరించడానికి ప్రజా వేదికను ఏర్పాటు చేశామని ఆ వేదిక కమిటీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పి.యాదగిరి, కె.కుమార్‌రెడ్డి తెలిపారు. గురువారం ప్రెస్‌క్లబ్‌లో వారు మాట్లాడారు. తామంతా ఐక్యతతో ప్రస్తుతం ప్రజా వేదికను ఏర్పాటు చేశామని తెలిపారు. ప్రజా వేదిక కమిటీ కార్యనిర్వాహక అధ్యక్షుడిగా మారెళ్ల శ్రీనివాసులు, ఉపాధ్యక్షులుగా ఎం.నారాయణ బాబు, కె.మురుగారెడ్డి, జె.శ్రీనివాసులు, షేక్ ఎన్‌డీ.రఫీ, వి.లీలావతమ్మ, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా జె.సతీష్, కార్యదర్శులుగా ఎస్‌కే.జబ్బార్, డి.సుబ్రమణ్యం, టి.మునీంద్ర, కె.చలపతి, ఎం.అరుణ, కోశాధికారిగా సీహెచ్.విజయ్యలను నియమించినట్లు తెలిపారు.

వైఎస్సార్ సీపీలో చేరిన టీడీపీ యువతకు పార్టీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానిస్తున్న భూమన అభినయ్‌రెడ్డి



ప్రజలను మోసగించడానికే

చంద్రబాబు పొత్తులు

- తిరుపతిలో అభినయ్ చేస్తున్న అభివృద్ధికి ఆకర్షితులయ్యాం
- టీడీపీ నుంచి భారీగా వైఎస్సార్ సీపీలో చేరిన యువత
- కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించిన భూమన అభినయ్‌రెడ్డి

తిరుపతి మంగళం: రాష్ట్రంలో ప్రజలను మోసగించడానికే చంద్రబాబు జనసేన, బీజేపీలతో పొత్తులు పెట్టుకుని నోటికి వచ్చిన అబద్ధాలు, మాయ మాటలతో ఎన్నికల్లో పోటీకి సిద్ధమయ్యాడని తిరుపతి వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి భూమన అభినయ్‌రెడ్డి మండిపడ్డారు. తిరుపతి పద్మావతిపురంలోని ఎమ్మెల్యే నివాసంలో గురువారం రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పాలనకు, తిరుపతిలో అభినయ్‌రెడ్డి చేస్తున్న అభివృద్ధికి ఆకర్షితులై నాయకుడు కృష్ణచైతన్య యాదవ్ ఆధ్వర్యంలో టీడీపీకి చెందినవారు వైఎస్సార్ సీపీలో చేరారు. అబ్బన్న కాలనీ, అశోక్ నగర్ టీడీపీకి చెందిన నాని, మురళి, జగదీశ్, ప్రకాష్, సర్దార్ లోకేష్, భాను, జ్ఞాన, వెంకటేష్, నాగరాజు, చిరు, శ్రవణ్ కుమార్ తదితరులకు భూమన అభినయ్‌రెడ్డి కండువాలను కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. నేడు దేశ అభివృద్ధికి యువతే కీలకమని, యువత తలచుకుంటే రాజకీయాలనే శాసించగలరని అభినయ్‌రెడ్డి అన్నారు. తిరుపతి నగరాన్ని మెట్రో నగరాలకు దీటుగా అభివృద్ధి చేశామన్నారు. రాష్ట్రంలో ప్రజలకు మంచి, మేలు చేసిన పార్టీ ఏదైనా ఉందంటే అది వైఎస్సార్ సీపీతో మాత్రమేనని టీడీపీ నుంచి పార్టీలో చేరిన యువత అన్నారు. రాష్ట్రంలో జగనన్న, తిరుపతి అభినయ్ అన్న చేస్తున్న అభివృద్ధికి ఆకర్షితులై పార్టీలో చేరామన్నారు. టీడీపీ, జనసేనలో ఉంటే యువతకు భవిష్యత్తు ఉండదన్న ఆలోచన, భయం ఉందన్నారు. తిరుపతి అభివృద్ధితో పాటు యువత భవిష్యత్తు కోసం అభినయ్‌రెడ్డి పడుతున్న తపన అభినందనీయమన్నారు. అభినయ్ అన్న వెంటే నడిచి పార్టీ గెలుపునకు యువత సత్తా చూపుతామన్నారు. నాయకులు దూది శివ, లడ్డీ వెంకటేశ్వర్లు, పద్మజ, నందగోపాల్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న అభినయ్‌రెడ్డి



సమావేశానికి హాజరైన ప్రజలు

భూమన చొరవతోనే బలిజ భవన్ పరిరక్షణ



మాట్లాడుతున్న డెప్యూటీ మేయర్ ముద్రనారాయణ

తిరుపతి కల్చరల్: టీటీడీ చైర్మన్, ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి చొరవతోనే తిరుపతిలోని బలిజ భవన్ కబ్జాకు గురికాకుండా పరిరక్షించుకోగలిగామని డెప్యూటీ మేయర్ ముద్రనారాయణ స్పష్టం చేశారు. గురువారం ప్రెస్‌క్లబ్‌లో ఆయన మాట్లాడారు. స్వలాభాపేక్ష, రాజకీయ గుర్తింపు కోసం కాపునాడు నేత సరితా నాగరాజు బలిజ భవన్‌పై తప్పుడు ప్రచారం చేస్తూ ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. గతంలో నలుగురు కాపు నేతలు ఎమ్మెల్యేలుగా పని చేసినా బలిజల సంక్షేమాన్ని పట్టించుకున్న దాఖలాలు లేవన్నారు. బలిజ భవన్ శిథిలావస్థలో ఉంటే అంతా సమష్టిగా కృషి చేసి కాంపౌండ్ నిర్మించామన్నారు. ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి సైతం రూ.5 లక్షలు ఇవ్వడంతోపాటు బలిజ భవన్‌ను పరిశుభ్రం చేయించి పరిరక్షించారన్నారు. వాస్తవాలు గ్రహించకుండా ఎన్నికల నేపథ్యంలో గుర్తింపుతో ఏదో లబ్ధి పొందాలని జనసేన అభ్యర్థి ఆరణి శ్రీనివాసులును గెలిపించాలని బలిజలకు పిలుపునివ్వడం విడ్డూరమన్నారు. 40 ఏళ్లలో ఎవ్వరూ చేయని విధంగా కేవలం మూడేళ్లలో డెప్యూటీ మేయర్ భూమన అభినయ్‌రెడ్డి తన కృషితో తిరుపతి అభివృద్ధిని పరుగులెత్తించారన్నారు. రానున్న ఎన్నికల్లో అభివృద్ధి చేసిన వారినే ప్రజలు గెలిపిస్తారని, స్వలాభం కోసం పార్టీ పొత్తులు పెట్టుకునేవారి మాటలు నమ్మరన్న విషయాన్ని గుర్తించాలని హితవు పలికారు. ఖాదీ భాండార్ డైరెక్టర్ దుద్దేల బాబు మాట్లాడుతూ కాపు నేత సరితా నాగరాజు ఐరన్ లెగ్ వంటి వారని, ఆయన మద్దతు పలికి జతకట్టిన మాజీ ఎమ్మెల్యేలు మోహన్, చదలవాడ, చిరంజీవిలకు రాజకీయ భవిష్యత్ లేకుండా పోవడమే ఇందుకు నిదర్శనమన్నారు. వయసులో చిన్నవారైనా భూమన అభినయ్‌రెడ్డి తిరుపతి ప్రజల సంక్షేమాన్ని గుర్తించి నగరాన్ని అత్యంత సుందరంగా తీర్చిదిద్దారని తెలిపారు. కొందరు రాజకీయ లబ్ధి కోసం చేసే తప్పుడు ప్రచారాలను ప్రజలు నమ్మరని, అభినయ్‌రెడ్డికి అండగా నిలిచి గెలిపించడం ఖాయమని స్పష్టం చేశారు. కార్పొరేటర్లు పొన్నాల చంద్ర, దూది కుమారి, అనీష్ రాయల్, కాపునాడు జిల్లా అధ్యక్షుడు పసుపులేటి సురేష్, జేసీఎస్ బాలిశెట్టి కిషోర్, సూర్యా రాయల్, కిరణ్ రాయల్ పాల్గొన్నారు.

ది ఫ్యామిలీ స్టార్ చిత్రం ట్రైలర్ విడుదల



ది ఫ్యామిలీ స్టార్ చిత్రం ట్రైలర్ విడుదల అనంతరం మాట్లాడుతున్న విజయ్ దేవరకొండ

- మంచి ఫ్యామిలీ ఎంటర్‌టైనర్
- హీరో విజయ్ దేవరకొండ వెల్లడి

తిరుపతి కల్చరల్: పరశురాం దర్శకత్వంలో రూపొందించిన ది ఫ్యామిలీ స్టార్ చిత్రం ట్రైలర్‌ను ప్రముఖ యువ హీరో విజయ్ దేవరకొండ గురువారం రాత్రి పీజీఆర్ థియేటర్‌లో అభిమానుల మధ్య విడుదల చేశారు. ట్రైలర్ విడుదలను పురస్కరించుకొని రేణిగుంట విమానాశ్రయానికి విచ్చేసిన హీరో విజయ్ దేవరకొండకు అభిమానులు భారీ స్థాయిలో స్వాగతం పలికారు. అక్కడ నుంచి తిరుపతిలోని పీజీఆర్ థియేటర్ వరకు అభిమానులు బైక్ ర్యాలీ చేపట్టారు. అనంతరం థియేటర్‌లో అభిమానుల కేరింతల నడుమ హీరో విజయ్ దేవరకొండ చిత్రం ట్రైలర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన అభిమానులనుద్దేశించి మాట్లాడుతూ తిరుమల శ్రీవారి దర్శనార్థం అనేక పర్యాయాలు తిరుపతికి వచ్చిన తాను మొదటి సారిగా సినిమా ఫంక్షన్‌కు తిరుపతికి రావడం సంతోషకరమన్నారు. ఇదే రోజు ఉదయం హైదరాబాద్‌లో ట్రైలర్ విడుదల చేసి నేరుగా తిరుపతికి చేరుకొని శ్రీవారి పాదాల చెంత చిత్రం ట్రైలర్‌ను విడుదల చేయడం మహద్భాగ్యమన్నారు. ఇక్కడ ప్రజలు, అభిమానులు చూపిన ఆదరణ చేసి మనసు ఉప్పొంగుతోందన్నారు. ఇప్పటి వరకు గీతగోవిందం వంటి చిత్రాలు చేశానని, వీటిని అన్నింటిని కలుపుకొని ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా ది ఫ్యామిలీ స్టార్ చిత్రాన్ని రూపొందించామన్నారు. కుటుంబ సమేతంగా ప్రజలంతా ది ఫ్యామిలీ స్టార్ చిత్రాన్ని వీక్షించి ఆదరించాలని పిలుపునిచ్చారు. మళ్లీ తిరుపతిలో ఈ చిత్రం విజయోత్సవ కార్యక్రమం నిర్వహిస్తామని, ఆ నమ్మకం ఉందన్నారు. అనంతరం హీరో విజయ్ దేవరకొండ అభిమానులతో సెల్ఫీ దిగుతూ సందడి చేశారు. ఈ కార్యక్రమంలో నిర్మాత దిల్‌రాజు, డిస్ట్రిబ్యూటర్, పీజీఆర్ సినిమా థియేటర్ అధినేత పాంద్రవేటి అభిషేక్‌రెడ్డి పాల్గొన్నారు.

న్యాయవాదుల సంఘం అధ్యక్షుడిగా గోపీచంద్



న్యాయవాదుల సంఘం నూతన కార్యవర్గం

తిరుపతి లీగల్: తిరుపతి న్యాయ వాదుల సంఘం అధ్యక్షుడిగా టి.గోపీచంద్ ఎన్నికయ్యారు. గురువారం తిరుపతి కోర్టు ఆవరణలో న్యాయవాదుల సంఘం కార్యవర్గ పదవులకు ఎన్నికలు నిర్వహించారు. మొత్తం 966 మంది న్యాయవాదులు ఓటు హక్కు కలిగి ఉండగా 726 మంది ఎన్నికల్లో ఓట్లు వేశారు. అధ్యక్ష పదవికి పోటీపడిన టి.గోపీచంద్‌కు 497 ఓట్లు, రాజమాణిక్యంకు 223 ఓట్లు పడ్డాయి. 10 ఓట్లు నోటాకు ఒక ఓటు చెల్లనిదిగా పడింది. దీంతో 274 ఓట్ల మెజారిటీతో టి.గోపీచంద్ అధ్యక్షుడిగా ఎంపికయ్యారు. ఉపాధ్యక్ష పదవికి వి.భవాని శంకర్‌కు 370 ఓట్లు ఓ.మునెయ్యకు 341 ఓటు పడ్డాయి. నోటాకు 14, ఒకటి చెల్లనిదిగా పోలైంది. దీంతో భవాని శంకర్ 29 ఓట్ల మెజారిటీతో ఉపాధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. ప్రధాన కార్యదర్శి పదవికి జోసెఫ్ మార్టిన్‌కు 385 ఓట్లు, షణ్ముగం యాదవ్‌కు 330 ఓట్లు, నోటాకు 10 ఓట్లు, ఒక ఓటు చెల్లకుండా పోయింది. దీంతో జోసెఫ్ మార్టిన్ 55 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. జాయింట్ సెక్రటరీ పదవికి మంజుల, మహిళ మెంబర్ పదవికి వసుమతి, కోశాధికారి పదవికి శ్రీనాథ్ ప్రసాద్, క్రీడలు సాంస్కృతిక కార్యదర్శిగా చంద్ర మోహన్, గ్రంథాలయ కార్యదర్శిగా కృష్ణప్రియ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సీనియర్ న్యాయవాది ఊటుపల్లి లక్ష్మన్న ఎన్నికల అధికారిగా నిర్వహించారు. గురువారం ఉదయం 9.30 గంటలకు ప్రారంభమైన ఎన్నికలు మధ్యాహ్నం నాలుగున్నర వరకు సాగాయి. ఐదు గంటల పైన కౌంటింగ్ ప్రారంభమై రాత్రి 9 గంటల వరకు జరిగింది. నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులకు పలువురు న్యాయవాదులు శుభాకాంక్షలు తెలియజేశారు.

పుట్టుకతోనే మానవ హక్కులు

ఏర్పేడు: మనుషులంతా ఒక్కటేనని, మనిషి పుట్టుకతోనే మానవ హక్కులు సంక్రమిస్తాయని ఆకాంక్ష స్వచ్ఛంద సేవా సంస్థ ప్రధాన కార్యదర్శి మార్థాల రవిబాబు అన్నారు. గురువారం మండలంలోని పాపానాయుడుపేట పాఠశాలలో మానవహక్కులపై అవగాహన సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ బాలలు, మానవ హక్కుల గురించి తెలుసుకోవాలన్నారు.

మామిడి సాగులో ప్రత్యేక శ్రద్ధ అవసరం

చంద్రగిరి: వేసవిలో మామిడి పంటలపై రైతులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం అవసరమని మండల ఉద్యాన అధికారి శైలజ అన్నారు. గురువారం ఆమె మండల పరిధిలోని గంగుడుపల్లి గ్రామంలోని మామిడి తోటలను పరిశీలించారు. ఉష్ణోగ్రతలు పెరగడం, గాలిలో తేమ శాతం తక్కువగా ఉండడంతో మామిడిలో తామర పురుగు, నల్ల తామర పురుగు, గొంగళి పురుగులు వృద్ధి చెందే అవకాశం ఎక్కువగా ఉంటుందని తెలిపారు. నివారణకు అజాడిరక్టిన్ 10,000 పీపీఎం 1 మి.లీ, బుప్రోపెజిన్ 15%ఈసీ+ ఎసిపేట్ 35% ఈసీ – 1 గ్రా, కార్బండజిమ్ 1 గ్రా, జిగురు 0.5 మి.లీ ఒక లీటరు నీటికి కలిపి తప్పనిసరిగా ఒకసారి పిచికారీ చేసుకోవాలని సూచించారు. బేనీషా, మల్లిక, నీలం తదితర టేబుల్ రకాలకు కాయ నిమ్మకాయ పరిమాణంలో ఉన్నప్పుడు ఫ్రూట్ కవర్లను కట్టాలన్నారు. దీంతో కాయకు తెగుళ్లు, పురుగులు, ఈదురు గాలుల నుండి రక్షణ కలుగుతుందన్నారు. అంతే కాకుండా మంచి ధరను పొందవచ్చని తెలిపారు. ఒకో ఫ్రూట్ కవర్ ధర రూ.2 నుంచి రూ.2.10కు మార్కెట్‌లో అందుబాటులో ఉన్నాయని తెలిపారు.



మామిడి పంటపై రైతులకు సూచనలు చేస్తున్న ఉద్యాన అధికారి శైలజ

పాఠశాలల్లో తనిఖీలు



పాకాల: మండలంలోని దామలచెరువు, మొరవపల్లి ఎంపీపీ పాఠశాలలను ఎంఈఓ బాబ్జీ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ ప్రతీ రోజు వర్క్ బుక్కులు రాయించడంతోపాటు ప్రత్యేకంగా భాషపై శ్రద్ధ పెట్టాలని తెలిపారు. విద్యార్థులకు రోజూ ఒక కొత్త ఆంగ్ల పదం నేర్పించాలని సూచించారు. రాబోయే విద్యా సంవత్సరంలో విద్యార్థులకు బూట్లు ఇవ్వడానికి అన్ని ప్రభుత్వ పాఠశాలల హెచ్ఎంలు విద్యార్థుల పాదాల కొలతలు తీసుకుని, ఆన్‌లైన్ చేయాలని తెలిపారు.

దారపోయినవి

[illegible] B.Tech (ECE) 1వ, [illegible] 4వ, [illegible] E160387 [illegible] NIT [illegible]

ఆర్.ఉజ్వల్
అడ్రస్: 7–140/[illegible], [illegible], [illegible], తిరుపతి,
ఫోన్:9440386633, 9704695277

ఉత్సాహంగా ప్రచారం



37వ డివిజన్ ఎన్నికల ప్రచారంలో కరపత్రాన్ని వృద్ధులకు అందజేస్తున్న టీటీడీ చైర్మన్ భూమన కరుణాకరరెడ్డి, మేయర్ డాక్టర్ శిరీష



ఎన్నికల ప్రచారానికి విచ్చేసిన టీటీడీ చైర్మన్‌కు పూలాభిషేకం



ప్రచారంలో పాల్గొన్న పార్టీ నేతలు, కార్యకర్తలు, ప్రజలు



36వ డివిజన్‌లో ప్రచారంలో దివ్యాంగురాలి మద్దతు



గాలివీధిలో వైఎస్సార్ సీపీ నూతన కార్యాలయం ప్రారంభోత్సవం

క్లుప్తంగా

పాఠశాలల్లో తనిఖీలు



విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలిస్తున్న ఎంఈఓ బాబ్జీ

పాకాల: మండలంలోని దామలచెరువు, మొర వపల్లి ఎంపీపీ పాఠశాలలను ఎంఈఓ బాబ్జీ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ ప్రతీ రోజు వర్క్ బుక్కులు రాయించడంతోపాటు ప్రత్యేకంగా భాషపై శ్రద్ధ పెట్టాలని తెలిపారు. విద్యార్థులకు రోజూ ఒక కొత్త ఆంగ్ల పదం నేర్పించాలని సూచించారు. రాబోయే విద్యా సంవత్సరంలో విద్యార్థులకు బూట్లు ఇవ్వడానికి అన్ని ప్రభుత్వ పాఠశాలల హెచ్ఎంలు విద్యార్థుల పాదాల కొలతలు తీసుకుని, ఆన్‌లైన్ చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వెంకటాచలం, సీఆర్పీ శ్రీనివాసులు పాల్గొన్నారు.

తైక్వాండో క్రీడలో ఉచిత శిక్షణ

తిరుపతి ఎడ్యుకేషన్: వేసవి సెలవుల నేపథ్యంలో ఈ నెల 29 నుంచి ఏప్రిల్ 30వ తేదీ వరకు తైక్వాండో క్రీడలో ఉచితంగా శిక్షణ ఇవ్వనున్నట్లు కోచ్ డాక్టర్ కె.గోపినాయుడు ఒక ప్రకటనలో తెలిపారు. తిరుపతి శ్రీదేవి కాంప్లెక్స్‌లోని తైక్వాండో శిక్షణ కేంద్రంలో ప్రతి రోజూ ఉదయం 6 నుంచి 8గంటల వరకు ఉచిత శిక్షణ ఉంటుందని పేర్కొన్నారు. ఒలింపిక్స్ గుర్తింపు పొందిన తైక్వాండో ఆత్మ రక్షణ క్రీడ అని తెలిపారు. ఆసక్తి ఉన్న వారు 95731 44231, 81217 71968 నంబర్లలో సంప్రదించాలని ఆయన కోరారు.

రైల్వే అసిస్టెంట్ సెక్యూరిటీ కమిషనర్‌గా రాజగోపాల్‌రెడ్డి



తిరుపతి రైల్వే స్టేషన్ డైరెక్టర్ కె.సత్యనారాయణతో రాజగోపాల్‌రెడ్డి

తిరుపతి(అలిపిరి): రేణిగుంట రైల్వే అసిస్టెంట్ సెక్యూరిటీ కమిషనర్‌గా కె.రాజగోపాల్ రెడ్డి బుధవారం పదవీ బాధ్యతలు చేపట్టారు. గతంలో ఈయన రైల్వే శిక్షణ కేంద్రం మౌలాలిలో ఉప ప్రధానోపాధ్యాయుడిగా విధులను నిర్వహించారు. అసిస్టెంట్ సెక్యూరిటీ కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన ఆయ న గురువారం తిరుపతి స్టేషన్ డైరెక్టర్ కె.సత్యనారాయణను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తిరుపతిలోని రైల్వే భద్రతా దళం కార్యాలయాన్ని పరిశీలించి సీ ఐ, ఎస్ఐ, సిబ్బందితో సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో ఇన్‌స్పెక్టర్ మధుసూదన్, ఎస్ఐలు రాంబాబు, రామకృష్ణారెడ్డి తదితరులు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం



సమావేశంలో మాట్లాడుతున్న ప్రజా వేదిక ప్రధాన కార్యదర్శి కె.కుమార్‌రెడ్డి

తిరుపతి కల్చరల్: రాజకీయాలతో నిమిత్తం లేకుండా ప్రజలను సమైక్య పరచడానికి, వారి సమస్యలు పరిష్కరించడానికి ప్రజా వేదికను ఏర్పాటు చేశామని ఆ వేదిక కమిటీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పి.యాదగిరి, కె.కుమార్‌రెడ్డి తెలిపారు. గురువారం ప్రెస్‌క్లబ్‌లో వారు మాట్లాడారు. తామంతా ఐక్యతతో ప్రస్తుతం ప్రజా వేదికను ఏర్పాటు చేశామని తెలిపారు. ప్రజా వేదిక కమిటీ కార్యనిర్వాహక అధ్యక్షుడిగా మారెళ్ల శ్రీనివాసులు, ఉపాధ్యక్షులుగా ఎం.నారాయణబాబు, కె.మురుగారెడ్డి, జె.శ్రీనివాసులు, షేక్ ఎన్‌డీ.రఫీ, వి.లీలావతమ్మ, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా జె.సతీష్, కార్యదర్శులుగా ఎస్‌కే.జబ్బార్, డి.సుబ్రమణ్యం, టి.మునీంద్ర, కె.చలపతి, ఎం.అరుణ, కోశాధికారిగా సీహెచ్.ఐజయ్యలను నియమించినట్లు తెలిపారు.

పుట్టుకతోనే మానవ హక్కులు

ఏర్పేడు: మనుషులంతా ఒక్కటేనని, మనిషి పుట్టుకతోనే మానవ హక్కులు సంక్రమిస్తాయని ఆకాంక్ష స్వచ్ఛంద సేవా సంస్థ ప్రధాన కార్యదర్శి మార్థాల రవిబాబు అన్నారు. గురువారం మండలంలోని పాపానాయుడుపేట పాఠశాలలో మానవహక్కులపై అవగాహన సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ బాలలు, మానవ హక్కుల గురించి తెలుసుకోవాలన్నారు.

వైఎస్సార్ సీపీ అనుబంధ సంఘాల కమిటీల నియామకం

భాకరాపేట: చంద్రగిరి నియోజకవర్గం చిన్నగొట్టిగల్లు మండలం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల కమిటీలను నియమిస్తూ కేంద్ర పార్టీ కార్యాలయం నుంచి ఆదేశాలు అందినట్లు ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి గురువారం పేర్కొన్నారు. చిన్నగొట్టిగల్లు మండలం, ఎర్రావారిపాళెం మండలాల బీసీ సెల్, ఎస్సీ, ఎస్టీ, రైతు విభాగం, క్రిస్టియన్, మైనారిటీ, మహిళా, విద్యార్థి, యువజన, సమాచార విభాగాలకు చెందిన కమిటీలను నియమించినట్లు తెలిపారు.

బీసీ సెల్ విభాగం

వైఎస్సార్ సీపీ మండల బీసీ సెల్ అధ్యక్షుడు శ్రీనివాసులు, ఉపాధ్యక్షుడు లోకేష్‌కుమార్, మారయ్య, ప్రధాన కార్యదర్శులు శివశంకర్, కిరణ్‌కుమార్, గోపి, మల్లీశ్వర్, కార్యదర్శులు, సంయుక్త కార్యదర్శులుగా మరో పది మందిని నియమించారు.

క్రిస్టియన్ మైనారిటీ సెల్

మండల పార్టీ అధ్యక్షుడిగా శైలేష్, ఉపాధ్యక్షులుగా ధర్మయ్య, సంపత్, ప్రధాన కార్యదర్శులు దానియేలు, రెడ్డిబాబు, రెడ్డెప్ప, ధనలక్ష్మి, కార్యదర్శులు, సంయుక్త కార్యదర్శులుగా మరో పది మందిని నియమించారు.

కల్చరల్ కమిటీ

మండల అధ్యక్షుడిగా హరి, ఉపాధ్యక్షులుగా సుబ్రమణ్యం, వెంకటపతి, ప్రధాన కార్యదర్శులుగా కుమార్ స్వామి, వెంకటరత్నం, సంయుక్త కార్యదర్శులు, కార్యదర్శులుగా మరో పది మందిని నియమించారు.

మహిళా విభాగం

మండల మహిళా అధ్యక్షురాలిగా కళావతి, ఉపాధ్యక్షులుగా లక్ష్మీదేవి, సుశీల, ప్రధాన కార్యదర్శులుగా భువనేశ్వరి, నాగసుధ, ఇంద్రమ్మ, కార్యదర్శులు, సంయుక్త కార్యదర్శులుగా మరో పది మందిని నియమించారు.

సమాచార విభాగం

మండల సమాచార విభాగం అధ్యక్షుడిగా సింహాల ప్రవీణ్‌కుమార్, ఉపాధ్యక్షులుగా రఘునాథ్, హరీష్ రెడ్డి, ప్రధాన కార్యదర్శులుగా విజయ్‌కుమార్‌రెడ్డి, షాజహాన్, మధుసూదనరెడ్డి, శ్రీనివాసులురెడ్డి, కార్యదర్శులు, సంయుక్త కార్యదర్శులుగా మరో పది మందిని నియమించారు.

రైతు విభాగం

మండల రైతు విభాగం అధ్యక్షుడిగా భయారెడ్డి, ఉపాధ్యక్షులుగా రెడ్డిశేఖర్‌రెడ్డి, సుబ్బారెడ్డి, ప్రధాన కార్యదర్శులుగా కుమార్‌స్వామిరెడ్డి, మురళీ, షన్మోహన్‌రెడ్డి, చెంగల్‌రాయులు, కార్యదర్శులు, సంయుక్త కార్యదర్శులు మరో పది మంది నియమించారు.

ఎస్సీ సెల్ విభాగం

మండల పార్టీ ఎస్సీ సెల్ విభాగం అధ్యక్షుడుగా గిరి, ఉపాధ్యక్షులుగా వెంకటరమణ, మణికంఠ, ప్రధాన కార్యదర్శులుగా చెంగల్‌రాయులు, తాతయ్య, గిరి, భాస్కర్, కార్య దర్శులు, సంయుక్త కార్యదర్శులుగా మరో పది మందిని నియమించారు.

ఎస్టీ సెల్ విభాగం

మండల ఎస్టీ సెల్ విభాగం అధ్యక్షుడిగా కిరణ్, ఉపాధ్యక్షులుగా నాగరాజ, చెంగల్‌రాయులు, ప్రధాన కార్యదర్శులుగా చంద్ర, చెంగయ్య, శంకర, రాజేంద్ర, కార్యదర్శులు, సంయుక్త కార్యదర్శులుగా మరో పది మందిని నియమించారు.

విద్యార్థి విభాగం

మండల విద్యార్థి విభాగం అధ్యక్షుడిగా నక్కా హరినాథ్, ఉపాధ్యక్షులుగా టిల్లుకుమార్‌రెడ్డి, సోమశేఖర్, ప్రధాన కార్యదర్శులుగా ముఖేష్ అనిల్‌ఖాన్, గణేష్, అఖిల్, ఇస్మాయల్, కార్యదర్శులు, సంయుక్త కార్యదర్శులుగా మరో పది మందిని నియమించారు.

మైనారిటీ సెల్ విభాగం

మండల మైనారిటీ సెల్ అధ్యక్షుడిగా మహ్మద్ సుహేల్, ఉపాధ్యక్షులుగా మహ్మద్‌నూర్, కరీ, ప్రధాన కార్యదర్శులుగా హసీంవల్లీ, మస్తాన్, మౌలా, మస్తాన్, కార్యదర్శులు, సంయుక్త కార్యదర్శులుగా మరో పది మందిని నియమించారు.

చేనేత విభాగం

మండల చేనేత కార్మిక సంఘం మండల అధ్యక్షులుగా సుబ్రమణ్యం, ఉపాధ్యక్షులుగా మహేష్, వెంకటచలపతి, ప్రదాన కార్యదర్శులుగా ప్రవీణ్ కుమార్, సుబ్రమణ్యం, ఆనంద్‌రెడ్డి, రామకృష్ణ, [illegible], సంయుక్త కార్య దర్శులుగా మరో పది మందిని నియమించారు.

యువజన విభాగం

మండల పార్టీ యువజన విభాగం అధ్యక్షుడిగా వై.శేఖర్, ఉపాధ్యక్షులుగా జీవన్‌కుమార్, సూర్యప్రకాష్, ప్రధాన కార్యదర్శులుగా కుమార్ రెడ్డి, కల్యాణ్‌కుమార్, కిరణ్‌బాబు, జబ్బుర్‌అహ్మద్‌ఖాన్, కార్యదర్శులు, సహాయ కార్యదర్శులుగా మరో పది మందిని నియమించారు.

వైఎస్సార్ సీపీ సేవాదళ్ విభాగం

మండల అధ్యక్షుడిగా మునిరెడ్డి, ఉపాధ్యక్షులుగా వెంకటేష్, దిలీప్, ప్రధాన కార్యదర్శులుగా మస్తాన్, సోమసుందరం, సోమశేఖర్, సుబ్రమణ్యం, కార్యదర్శులు, సహాయ కార్య దర్శులుగా మరో పది మంది నియామకం

ఎర్రావారిపాళెం మండలంలో..

భాకరాపేట: చంద్రగిరి నియోజకవర్గం ఎర్రావారిపాళెం మండలం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల కమిటీలను కేంద్ర పార్టీ కార్యాలయం ప్రకటించినట్లు చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి గురువారం పేర్కొన్నారు. చిన్నగొట్టిగల్లు మండలం, ఎర్రావారిపాళెం మండలాల బీసీ సెల్, ఎస్సీ, ఎస్టీ, రైతు విభాగం, క్రిస్టియన్, మైనారిటీ, మహిళా, విద్యార్థి, యువజన, సమాచార విభాగాలకు చెందిన కమిటీలను నియమించినట్లు తెలిపారు.

క్రిస్టియన్ విభాగం

చంద్రగిరి నియోజకవర్గం క్రిస్టియన్ విభాగం అధ్యక్షుడిగా జీజే యశ్వంత్‌ను నియమించారు.

వైద్యుల విభాగం

మండల వైద్యుల విభాగం అధ్యక్షుడిగా వేణుగోపాల్‌రెడ్డి, ఉపాధ్యక్షులుగా రమణ, డి.నాయక్, ప్రధాన కార్యదర్శులుగా రెడ్డి ప్రసాద్, మస్తాన్, ప్రభాకర్‌ను నియిమించారు.

బీసీ సెల్ విభాగం

మండల పార్టీ బీసీ సెల్ అధ్యక్షుడు వెంకటసిద్ధులు, ఉపాధ్యక్షులు రమణ, వెంకటరమణ, ప్రధాన కార్యదర్శులు వెంకటరమణనాయుడు, సుబాలయ్యనాయుడు, సుధాకర్, శ్రీనివాసులు కార్యదర్శులు, సంయుక్త కార్యదర్శులుగా మరో పది మందిని నియమించారు.

కల్చరల్ కమిటీ

మండల పార్టీ అధ్యక్షుడుగా రామయ్య, ఉపాధ్యక్షులుగా చెంగల్‌రెడ్డి, రమణ నియమితులయ్యారు.

ఐటీ విభాగం

మండల పార్టీ ఐటీ విభాగం అధ్యక్షుడిగా కుమార్ స్వామిరెడ్డి, ఉపాధ్యక్షులుగా పవన్, రాజశేఖర్, ప్రధాన కార్యదర్శులుగా భానుప్రకాష్, రాజశేఖర్‌రెడ్డిలను నియమించారు.

మండల లీగల్ సెల్ విభాగం

మండల లీగల్ సెల్ విభాగం అధ్యక్షుడిగా నాగరాజ, ఉపాధ్యక్షులుగా సుధాకర్‌రెడ్డి, పురుషోత్తమరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా శ్రీనివాసులు నియమితులయ్యారు.

మహిళా విభాగం

మండల పార్టీ అధ్యక్షురాలిగా శివలక్ష్మి, ఉపాధ్యాకురాలుగా జయమ్మ , చందనారెడ్డి, ప్రధాన కార్యదర్శులుగా దిల్‌షా, కమల, రాణి, శశికళ, కార్యదర్శులు, సంయుక్త కార్యదర్శులుగా మరో పది మందిని నియమించారు.

రైతు విభాగం

మండల పార్టీ రైతు విభాగం అధ్యక్షుడిగా రాజారెడ్డి, ఉపాధ్యక్షులుగా ఇరగంరెడ్డి, రెడ్డిమోహన్, ప్రధాన కార్యదర్శులుగా సిద్ధరామిరెడ్డి, చంద్రారెడ్డి, అమర్‌నాథ్‌రెడ్డి, బాబురెడ్డి, కార్యదర్శులు, సంయుక్త కార్యదర్శులు మరో పది మందిని నియమించారు.

ఎస్సీ సెల్ విభాగం

మండల పార్టీ ఎస్సీ సెల్ విభాగం అధ్యక్షుడిగా కృష్ణమూర్తి,, ఉపాధ్యక్షులుగా నాగరాజ, ఆనంద్, ప్రధాన కార్యదర్శులుగా శివకుమార్, అంజయ్య, రాజేంద్ర, కార్యదర్శులు, సంయుక్త కార్యదర్శులుగా మరో పది మందిని నియమించారు.

ఎస్టీ సెల్ విభాగం

మండల ఎస్టీ సెల్ విభాగం అధ్యక్షుడిగా వెంకటేష్, ఉపాధ్యక్షులుగా సుభానాయక్, కృష్ణమూర్తి, ప్రధాన కార్యదర్శులుగా రామ్మూర్తి, సుధాకర్, వెంకటేష్, శోభానాయక్, కార్యదర్శులు, సంయుక్త కార్యదర్శులుగా మరో పది మందిని నియమించారు.

విద్యార్థి విభాగం

మండల విద్యార్థి విభాగం అధ్యక్షుడిగా గంగాధర్ రెడ్డి, ఉపాధ్యక్షులుగా సూర్యప్రకాష్ , చెంగల్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శులుగా జతిన్, మహేంద్ర, నాగేంద్ర, అరుణ్ కార్యదర్శులు, సంయుక్త కార్యదర్శులుగా మరో పది మందిని నియమించారు.

మైనారిటీ సెల్ విభాగం

మండల మైనారిటీ సెల్ అధ్యక్షుడిగా మస్తాన్, ఉపాధ్యక్షులుగా అన్వర్, ఖాజాపీర్, ప్రధాన కార్యదర్శులుగా మహ్మద్‌ఖాన్, షేక్‌ముభాకర్, షమీఉల్లా, మబాఖాన్, కార్యదర్శులు, సంయుక్త కార్యదర్శులుగా మరో పది మందిని నియమించారు.

చేనేత విభాగం

మండల చేనేత కార్మిక సంఘం మండల అధ్యక్షుడిగా సురేంద్ర, ఉపాధ్యక్షులుగా మహేష్, లక్ష్మీదేవి, ప్రధాన కార్యదర్శులుగా రమణ, నాగరాజ, ఆంజినేయులు, శ్రీనివాసులు, కార్యదర్శులు, సంయుక్త కార్యదర్శులుగా మరో పది మందిని నియమించారు.

యువజన విభాగం

మండల పార్టీ యువజన విభాగం అధ్యక్షుడిగా మనోహర్‌రెడ్డి, ఉపాధ్యక్షులుగా బాలాజీ నాయుడు, ముఖేష్, ప్రదాన కార్యదర్శులుగా కొండారెడ్డి, మల్లికార్జునరెడ్డి, లోకేష్, మహేశ్వరరెడ్డి, కార్యదర్శులు, సహాయ కార్యదర్శులుగా మరో పది మందిని నియమించారు.

వైఎస్సార్ సీపీ సేవాదళ్ విభాగం

మండల అధ్యక్షుడిగా రెడ్డెప్పరెడ్డి, ఉపాధ్యక్షులుగా రవీంద్రరెడ్డి, నారాయణరెడ్డి, ప్రధాన కార్యదర్శులుగా గోపి, నాగరాజ, ముఖేష్, అనిల్, కార్యదర్శులు, సహాయ కార్యదర్శులుగా మరో పది మంది నియమితులయ్యారు.

మండల వాణిజ్య విభాగం

మండల వాణిజ్య విభాగం అధ్యక్షుడిగా రెడ్డెప్పశెట్టి, ఉపాధ్యక్షులుగా కృష్ణమూర్తి, వెంకటసిద్దయ్య నియమితులయ్యారు.

ప్రచార విభాగం

మండల ప్రచార విభాగం అధ్యక్షుడిగా జయంత్, ఉపాధ్యక్షులుగా రెడ్డెప్ప, ప్రదీప్‌రెడ్డి, ప్రధాన కార్యర్శులుగా వెంకటేశ్వరరెడ్డి, శివకుమార్, రాజారెడ్డి, హరినాథరెడ్డి నియమితులయ్యారు.

వైఎస్సార్ సీపీలో చేరిన టీడీపీ యువతకు పార్టీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానిస్తున్న భూమన అభినయ్‌రెడ్డి



ప్రజలను మోసగించడానికే

చంద్రబాబు పొత్తులు

తిరుపతి మంగళం: రాష్ట్రంలో ప్రజలను మోసగించడానికే చంద్రబాబు జనసేన, బీజేపీలతో పొత్తులు పెట్టుకుని నోటికి వచ్చిన అబద్దాలు, మాయ మాలతో ఎన్నికల్లో పోటీకి సిద్ధమయ్యాడని తిరుపతి వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి భూమన అభినయ్‌రెడ్డి మండిపడ్డారు. తిరుపతి పద్మావతిపురంలోని ఎమ్మెల్యే నివాసంలో గురువారం రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పాలనకు, తిరుపతిలో అభినయ్‌రెడ్డి చేస్తున్న అభివృద్ధికి ఆకర్షితులై నాయకుడు కృష్ణచైతన్య యాదవ్ ఆధ్వర్యంలో టీడీపీకి చెందినవారు వైఎస్సార్ సీపీలో చేరారు. అబ్బన్న కాలనీ, అశోక్ నగర్ టీడీపీకి చెందిన నాని, మురళి, జగదీశ్, ప్రకాష్, సర్దార్ లోకేష్, భాను, జ్ఞాన, వెంకటేష్, నాగరాజు, చిరు, శ్రవణ్ కుమార్ తదితరులకు భూమన అభినయ్‌రెడ్డి కండువాలను కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. నేడు దేశ అభివృద్ధికి యువతే కీలకమని, యువత తలచుకుంటే రాజకీయాలనే శాసించగలరని అభినయ్‌రెడ్డి అన్నారు. తిరుపతి నగరాన్ని మెట్రో నగరాలకు దీటుగా అభివృద్ధి చేశామన్నారు. రాష్ట్రంలో ప్రజలకు మంచి, మేలు చేసిన పార్టీ ఏదైనా ఉందంటే అది వైఎస్సార్ సీపీతో మాత్రమేనని టీడీపీ నుంచి పార్టీలో చేరిన యువత అన్నారు. రాష్ట్రంలో జగనన్న, తిరుపతి అభినయ్ అన్న చేస్తున్న అభివృద్ధికి ఆకర్షితులై పార్టీలో చేరామన్నారు. టీడీపీ, జనసేనలో ఉంటే యువతకు భవిష్యత్తు ఉండదన్న ఆలోచన, భయం ఉందన్నారు. తిరుపతి అభివృద్ధితో పాటు యువత భవిష్యత్తు కోసం అభినయ్‌రెడ్డి పడుతున్న తపన అభినందనీయమన్నారు. అభినయ్ అన్న వెంటే నడిచి పార్టీ గెలుపునకు యువత సత్తా చూపుతామన్నారు. నాయకులు దూది శివ, లల్లీ వెంకటేశ్వర్లు, పద్మజ, నందగోపాల్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న అభినయ్‌రెడ్డి



సమావేశానికి హాజరైన జనం

భూమన చొరవతోనే బలిజ భవన్ పరిరక్షణ



మాట్లాడుతున్న డెప్యూటీ మేయర్ ముద్రనారాయణ

తిరుపతి కల్చరల్: టీటీడీ చైర్మన్, ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి చొరవతోనే తిరుపతిలోని బలిజ భవన్ కబ్జాకు గురికాకుండా పరిరక్షించుకోగలిగామని డెప్యూటీ మేయర్ ముద్రనారాయణ స్పష్టం చేశారు. గురువారం ప్రెస్‌క్లబ్‌లో ఆయన మాట్లాడారు. స్వలాభాపేక్ష, రాజకీయ గుర్తింపు కోసం కాపునాడు నేత సరితా నాగరాజు బలిజ భవన్‌పై తప్పుడు ప్రచారం చేస్తూ ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. గతంలో నలుగురు కాపు నేతలు ఎమ్మెల్యేలుగా పని చేసినా బలిజల సంక్షేమాన్ని పట్టించుకున్న దాఖలాలు లేవన్నారు. బలిజ భవన్ శిథిలావస్థలో ఉంటే అంతా సమష్టిగా కృషి చేసి కాంపౌండ్ నిర్మించామన్నారు. ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి సైతం రూ.5 లక్షలు ఇవ్వడంతోపాటు బలిజ భవన్‌ను పరిశుభ్రం చేయించి పరిరక్షించారన్నారు. వాస్తవాలు గ్రహించకుండా ఎన్నికల నేపథ్యంలో గుర్తింపుతో ఏదో లబ్ధి పొందాలని జనసేన అభ్యర్థి ఆరణి శ్రీనివాసులును గెలిపించాలని బలిజలకు పిలుపునివ్వడం విడ్డూరమన్నారు. 40 ఏళ్లలో ఎవ్వరూ చేయని విధంగా కేవలం మూడేళ్లలో డెప్యూటీ మేయర్ భూమన అభినయ్‌రెడ్డి తన కృషితో తిరుపతి అభివృద్ధిని పరుగులెత్తించారన్నారు. రానున్న ఎన్నికల్లో అభివృద్ధి చేసిన వారినే ప్రజలు గెలిపిస్తారని, స్వలాభం కోసం పార్టీ పొత్తులు పెట్టుకునేవారి మాటలు నమ్మరన్న విషయాన్ని గుర్తించాలని హితవు పలికారు. ఖాదీ భాండార్ డైరెక్టర్ దుద్దేల బాబు మాట్లాడుతూ కాపు నేత సరితా నాగరాజు ఐరన్ లెగ్ వంటి వారని, ఆయన మద్దతు పలికి జతకట్టిన మాజీ ఎమ్మెల్యేలు మోహన్, చదలవాడ, చిరంజీవిలకు రాజకీయ భవిష్యత్ లేకుండా పోవడమే ఇందుకు నిదర్శనమన్నారు. వయసులో చిన్నవారైనా భూమన అభినయ్‌రెడ్డి తిరుపతి ప్రజల సంక్షేమాన్ని గుర్తించి నగరాన్ని అత్యంత సుందరంగా తీర్చిదిద్దారని తెలిపారు. కొందరు రాజకీయ లబ్ధి కోసం చేసే తప్పుడు ప్రచారాలను ప్రజలు నమ్మరని, అభినయ్‌రెడ్డికి అండగా నిలిచి గెలిపించడం ఖాయమని స్పష్టం చేశారు. కార్పొరేటర్లు పొన్నాల చంద్ర, దూది కుమారి, అనీష్ రాయల్, కాపునాడు జిల్లా అధ్యక్షుడు పసుపులేటి సురేష్, జేసీఎస్ బాలిశెట్టి కిషోర్, సూర్యా రాయల్, కిరణ్ రాయల్ పాల్గొన్నారు.

మామిడి సాగులో ప్రత్యేక శ్రద్ధ అవసరం



మామిడి పంటపై రైతులకు సూచనలు చేస్తున్న ఉద్యాన అధికారి శైలజ

చంద్రగిరి: వేసవిలో మామిడి పంటలపై రైతులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం అవసరమని మండల ఉద్యాన అధికారి శైలజ అన్నారు. గురువారం ఆమె మండల పరిధిలోని గంగుడుపల్లి గ్రామంలోని మామిడి తోటలను పరిశీలించారు. ఉష్ణోగ్రతలు పెరగడం, గాలిలో తేమ శాతం తక్కువగా ఉండడంతో మామిడిలో తామర పురుగు, నల్ల తామర పురుగు, గొంగళి పురుగులు వృద్ధి చెందే అవకాశం ఎక్కువగా ఉంటుందని తెలిపారు. నివారణకు అజాడిరక్టిన్ 10,000 పీపీఎం 1 మి.లీ, బుప్రోపెజిన్ 15%ఈసీ+ ఎసిపేట్ 35% ఈసీ - 1 గ్రా, కార్బండజిమ్ 1 గ్రా, జిగురు 0.5 మి.లీ ఒక లీటరు నీటికి కలిపి తప్పనిసరిగా ఒకసారి పిచికారీ చేసుకోవాలని సూచించారు. బేనీషా, మల్లిక, నీలం తదితర టేబుల్ రకాలకు కాయ నిమ్మకాయ పరిమాణంలో ఉన్నపుడు ఫ్రూట్ కవర్లను కట్టాలన్నారు. దీంతో కాయకు తెగుళ్ల, పురుగులు, ఈదురు గాలుల నుండి రక్షణ కలుగుతుందన్నారు. అంతే కాకుండా మంచి ధరను పొందవచ్చని తెలిపారు. ఒకో ఫ్రూట్ కవర్ ధర రూ.2 నుంచి రూ.2.10కు మార్కెట్‌లో అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఎండల తీవ్రత ఎక్కువగా ఉంది కనుక మామిడి తోటలలో నీరు లేని వారు మల్టీ కె-10 గ్రా ఒక లీటరు నీటికి కలిపి కాయ నిమ్మకాయ సైజులో ఉన్నపుడు పిచికారీ చేసుకుని పిందె రాలకుండా, నీటి ఎద్దడి నుండి తోటను రక్షించుకోవచ్చని, నీరు ఉన్నవారు అవసరాన్ని బట్టి పది రోజులకు ఒకసారి నీరు పెట్టాలని రైతులకు ఆమె సూచించారు.

ముక్కంటి సేవలో..



గురు దక్షిణామూర్తి సన్నిధి వద్ద కరికాలవలవన్

శ్రీకాళహస్తి: జ్ఞానప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామిని గురువారం రాష్ట్ర దేవదాయశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ కరికాలవలవన్ కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. దక్షిణ గోపురం వద్ద ఈవో ఎస్వీ నాగేశ్వరరావు ఆయనకు స్వాగతం పలికారు. దర్శనానంతరం గురుదక్షిణామూర్తి సన్నిధి వద్ద వేదపండితులు ఆశీర్వచనం పలికి, అమ్మవార్ల జ్ఞాపిక, తీర్థప్రసాదాలు అందజేశారు.

దారపోయినవి

... B.Tech (ECE) ... NIT ...

అర్.ఉజ్వల్

ఫోన్:9440386633, 9704695277

న్యాయవాదుల సంఘం అధ్యక్షుడిగా గోపీచంద్

తిరుపతి లీగల్: తిరుపతి న్యాయ వాదుల సంఘం అధ్యక్షుడిగా టి.గోపీచంద్ ఎన్నికయ్యారు. గురువారం తిరుపతి కోర్టు ఆవరణలో న్యాయవాదుల సంఘం కార్యవర్గ పదవులకు ఎన్నికలు నిర్వహించారు. మొత్తం 966 మంది న్యాయవాదులు ఓటు హక్కు కలిగి ఉండగా 726 మంది ఎన్నికల్లో ఓట్లు వేశారు. అధ్యక్ష పదవికి పోటీపడిన టి.గోపీచంద్‌కు 497 ఓట్లు, రాజమాణిక్యంకు 223 ఓట్లు పడ్డాయి. 10 ఓట్లు నోటాకు ఒక ఓటు చెల్లనిదిగా పడింది. దీంతో 274 ఓట్ల మెజారిటీతో టి.గోపీచంద్ అధ్యక్షుడిగా ఎంపికయ్యారు. ఉపాధ్యక్ష పదవికి వి.భవాని శంకర్‌కు 370 ఓట్లు ఓ.మునెయ్యకు 341 ఓటు పడ్డాయి. నోటాకు 14, ఒకటి చెల్లనిదిగా పోలైంది. దీంతో భవాని శంకర్ 29 ఓట్ల మెజారిటీతో ఉపాధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. ప్రధాన కార్యదర్శి పదవికి జోసెఫ్ మార్టిన్‌కు 385 ఓట్లు, షణ్ముగం యాదవ్‌కు 330 ఓట్లు, నోటాకు 10 ఓట్లు, ఒక ఓటు చెల్లకుండా పోయింది. దీంతో జోసెఫ్ మార్టిన్ 55 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. జాయింట్ సెక్రటరీ పదవికి మంజుల, మహిళ మెంబర్ పదవికి వసుమతి, కోశాధికారి పదవికి శ్రీనాథ్ ప్రసాద్, క్రీడలు సాంస్కృతిక కార్యదర్శిగా చంద్రమోహన్, గ్రంథాలయ కార్యదర్శిగా కృష్ణప్రియ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సీనియర్ న్యాయవాది ఊటుపల్లి లక్ష్మన్న ఎన్నికల అధికారిగా నిర్వహించారు.